తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

శనివారం 01 నవంబర్ 2025 | పేజీలు : 8

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం

### సాగరం వెంకటస్వామి , కనికరపు రాకేష్



**వేములవాడ(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు చారిత్రకం కావాలని కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, కనికరపు రాకేష్ అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్, బంజారా నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. యువకుడు, విద్యావంతుడు, స్థానికుడు అయిన నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. ప్రజల సమస్య ఉంటే నేనున్నానని చెప్పే వ్యక్తి నవీన్ యాదవ్ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి నిరుపేదకు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు వంటి పథకాలను గుర్తు చేశారు. ధనిక%-%పేద తేడా లేకుండా అందరికీ సన్న బియ్యం అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించిందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టడం జరుగుతోందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి వెళ్తోందని పేర్కొంటూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు గట్టి మెజార్టీతో విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, బీసీ సెల్ నియోజకవర్గ ఇంచార్జ్ అంబాటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ నాయకులు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో పోరాటాల ఫలితమే మెడికల్ కళాశాల స్థాపన..

- పాత ప్రిన్సిపల్ నియంతృత్వ ధోరణితోనే హోదా మార్పు..
- ప్రభుత్వ జనరల్ అస్పత్రికి నూతన సూపరిండెంట్‌ను నియమించాలి..
- మెడికల్ కాలేజీ నూతన ప్రిన్సిపల్ నరేందర్‌ను సన్మానించిన దినేష్..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి మెడికల్ కళాశాల (సిమ్స్) నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి..పూలగుచ్ఛం అందించిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. లెనిన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీకి నాయకులు వెళ్లి ప్రిన్సిపాల్ నరేందర్‌ను కలిసిన అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలన్నారు. మంచి నాణ్యతమైన వైద్య విద్య అందించేందుకు కృషి చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో వివిధ ప్రాంతాల్లో నుంచి వచ్చిన వైద్య విద్యార్థులకు మంచి వైద్యశాస్త్రంలో భోదన అందించి మెరుగైన, నైపుణ్యం కల్గిన వైద్యులను సమాజానికి అందించి మంచి పేరు వచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రిన్సిపాల్‌కు సూచించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి మెడికల్ కళాశాల స్థాపన చేసుకొంటే పాత ప్రిన్సిపల్ నియంత్రత్వ ధోరణితో మెడికల్ కళాశాల, ప్రభుత్వ అస్పత్రి కేవలం సొంత ప్రయివేట్ అస్పత్రిలా వ్యవహరిస్తు సిబ్బందిని, వర్కర్లను నాన రకాలుగా ఇబ్బందులు పెట్టడం, ఎన్నో పోరాటాలు చేసి డీఎంఈ, ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రిన్సిపల్ బాధ్యతల నుండి తొలగించారని అయిన పేర్కొన్నారు. అస్పత్రి సూపరిండెంట్‌ను కూడా త్వరగ మార్చి నూతన సూపరిండెంట్‌ను నియామిస్తే ప్రభుత్వ జనరల్ అస్పత్రి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మెడికల్ కళాశాల నిర్వహణ, వైద్య విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రిన్సిపల్ నరేందర్‌ను కోరామని దినేష్ తెలిపారు.

## వేములవాడ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా సరిపెల్లి కార్తీక్



**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుని ఎన్నికలు శుక్రవారం హోరా హోరిగా సాగాయి, మొత్తం ఓటర్ల సంఖ్య 218 ఉండగా పోలైన ఓట్లు 203 కాగా 66 ఓట్లు అనుముల బాలయ్య కి రాగా, సరిపెల్లి కార్తీక్ కి 137 ఓట్లు సాధించి 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా సరిపెల్లి కార్తీక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాక్టర్ యూనియన్‌ని మరింత బలోపేతం చేసి, యూనియన్ సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు కేరళ మోడల్ విద్యార్థి ఎంపిక

**సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) :** ఇటీవల సెంటినరీ కాలనీలో జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో కేరళ మోడల్ పాఠశాల విద్యార్థి అత్యంత ప్రతిభ కనపరిచి ఎంపికైనట్లు కేరళ మోడల్ పాఠశాల రెస్పాండెంట్ వైస్ ప్రిన్సిపాల్ సిజ్జు ఎస్ నాయర్, స్మిత ఎస్ నాయర్ తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి కేరళ మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదివే బొంగూరి అభిషేక్ విద్యార్థి ఎంపికయ్యారు. నేటి నుండి నాలుగో తేదీ వరకు మహబూబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నట్లు కరస్పాండెంట్ సిజు ఎస్ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్ ఉపాధ్యాయులు కిరణ్ అభినందించారు.

## “అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సభ్యులు” తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోండి

### సహకార రంగం లో “కరీంనగర్ జిల్లా చరిత్ర సృష్టించింది”
### 8సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో,అక్టోబర్ 31(జనంసాక్షి) :** సహకార రంగంలో కరీంనగర్ జిల్లాకు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత 8సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా, ఖాతా దారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి తెలిపారు. అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, ఎండి చంద్, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా, అస్థాపురం రమేష్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు




**రాయికల్ అక్టోబర్ 31(జనం సాక్షి):** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సుమారు 120 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుంది. ఈ వ్యాధికి కారణమైన వైరస్ వ్యాధి గ్రస్త జీవాల లాలా జలంలో, విసర్జితాలలో ఉంటుంది. పశువులను రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. వ్యాధి సోకిన పశువులలో జ్వరం 103 నుండి 105 ఎఫ్ వరకు ఉంటుంది. నోటిలో మరియు కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయి. వ్యాధి సోకినపుడు చూడి పశువులు ఈడ్చుకు పోయే అవకాశం కూడా ఉంటుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా నష్టం కలుగుతుంది. అశ్రద్ధ చేసినపుడు వ్యాధి ముదిరి పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. వ్యాధి గ్రస్త పశువులను వేరు చేసి యాంటీబయాటిక్, అంటి ఇన్ఫ్లమేటరీ, బలపు మందులను పశు వైద్యుని చేత తగిన చికిత్స చేయించాలి. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు మిర్యాల నాగేందర్ రెడ్డి, వాసం శివ కుమార్ , కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య, రైతులు వెంకట సుబ్బారావు, మంగళవారం మహేష్ వెంకటేశం, మందుల రాజాం తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే మంచి గుర్తింపు

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తేనే మంచి ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఆర్ జి త్రీ ఏరియా ఓసిపి టు మైన్ లో పనిచేసిన ఏ గోలపు మల్లయ్య , మోత్కూరీ వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం వారు అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన మల్లయ్య, మోత్కూరి వెంకటేశ్వర్లు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు పదవి విరమణ అనంతరం దంపతులు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** భారతదేశ మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధం తిని సం దర్భ ంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళిలు అర్పించి అనంతరం వారి వర్ధంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పలకలు, పుస్తకలు, పెనులు, పంపిణి చేయడం జరిగింది. దుబ్బపల్లి గ్రామం లో యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాడిశెట్టి అనిల్ అధ్వర్యంలో ప్రాథమిక పాటశాలలో నీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేయడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ , దుబ్బపల్లి గ్రామశాఖ యూత్ అద్యక్షుడు పల్లికొండ రాజేందర్, సినియర్ నాయకులు ఐద గట్టయ్య,తోకల రమేష్ గారు, కోశాదికారి తాళ్లపెల్లి ప్రశాంత్ గౌడ్ చిల్లపల్లి యూత్ అధ్యక్షుడు యెల్పుల శ్రీకర్ , బెస్తపల్లి యూత్ అధ్యక్షులు ధర్మాజీ సాయి కుమార్ , ఉపాధ్యక్షుడు మలేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

### పిఏసిఎస్ చైర్మన్ శపథం రెడ్డి

**పిట్లం అక్టోబర్ 31(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని భారత తొలి ఏకైక మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి అని పిఏసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి అన్నారు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు ఇందిరా చౌక్ వద్ద ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ తెచ్చిన సేవలు బ్యాంకులు, జాతీయకరణ, రాజభరణాలు, పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణ పథకాలు, మహిళా సాధికరిత, సంస్కరణలు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు దేశాభివృద్ధికి బాటలు వేశాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంబిగే హన్మండ్లు, అశోక్, శేఖర్, మోహిన్, ఇమ్రోజ్, మహమ్మద్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ 106 వ. ఆవిర్భావ దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి)** కామారెడ్డి వాటర్ సెక్షన్ కోర్టు రోడ్డు వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి. ఎల్ నరసింహారెడ్డి. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 105 సంవత్సరాలనుండి 106 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిందని దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని ఆయన అన్నారు. దేశ స్వతంత్రంలో నాటి బ్రిటీష్ ప్రభుత్వంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీదని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోట్లుగా చేయడం సరికాదని 44 కార్మిక చట్టాలను నాడు పార్లమెంటులో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జరిగిందని ఆయన అన్నారు నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని. కనీస వేతనం 26 వేల కార్మికులకు పని భద్రత కల్పించాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలి. అనేక రంగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని .106. వ. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు. వి ఎల్ నరసింహారెడ్డి, మరియు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్, ఏఐటీయూసీ గౌరవ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్. మున్సిపల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కామారెడ్డి పట్టణ కార్యదర్శ నర్సింగ్ రావు, ఆర్ లక్ష్మణ్. జి రాజు, సుదర్శన్. రాజిరెడ్డి, ఎండి కరీముద్దీన్, బి గంగాధర్, పి శ్రీనివాస్, ప్రకాష్, బాల్రాజ్, సిహెచ్ స్వామి, సిహెచ్ రాజు, ఎండి ఇబ్రహీం,. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే శ్రీనివాస్, ఎం డి. రఫిక్, సంతోష్ శ్రీనివాస్ సివిల్ సప్లై నాయకులు శ్రీనివాస్ ఏం సంతోష్ మహిపాల్ మరియు 106 ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం లో వివిధ కార్మిక సంఘ నాయకులు కామారెడ్డి కేంద్రంలోని పాత వాటర్ సెక్షన్ వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌తో జరిపిన చర్చలు విజయవంతయ- పిఐటియు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి)**సానిటేషన్ వాటర్ వర్క్స్ విభాగం మున్సిపల్ సిఐటియు నాయకులతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డితో కార్మికుల సమస్యలపై జరిపిన చర్చలు ఉమ్మడిగా సమస్యలు విజయవంత మయ్యాయి. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ లో మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తానని, 60 సంవత్సరాల నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం మరియు అనారోగ్యంతో విధులకు హాజరుకాని వారిని యధావిధిగా తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. పారిశుద్ధ కార్మికులకు పనిముట్లు చీపుర్లు పారలు గ్లౌజులు యూనిఫామ్ వాహనాల ఇన్సూరెన్స్ రిపేర్ చేయిస్తానని చెప్పడం జరిగింది. ఓరియంటల్ స్కూల్ వద్ద టాయిలెట్స్ మరియు ఆర్డీవో ట్యాంక్ వద్ద, గడి వాటర్ ట్యాంక్ వద్ద, టాయిలెట్స్ నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. శానిటేషన్ లో పిఎఫ్ అకౌంట్ తప్పు ఉన్నవారు పేర్లు కూడా పేర్లు కూడా సరి చేస్తానని కమిషనర్ తెలియజేశారు.వాటర్ వర్క్స్ కమిటీ వేసినందుకుగాను, కమిషనర్ రాజేందర్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇవ్వడం అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ బకాయి పడ్డ 24 నెలల ఈపీఎఫ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని కంప్యూటర్ విభాగంలో పని చేస్తున్న ఆపరేటర్స్ కు మరియు ఎలక్ట్రీషన్ వాల్ ఆపరేటర్లు అండ్ టెక్నీషియన్లుగా కేటగిరిలో వారీగా జీతాలు పెంచి ఇవ్వాలని కమిషనర్ ను కోరడం జరిగింది. లీకేజ్ టీం లో పనిచేస్తున్న వారికి పనిముట్లు ఇవ్వాలని మరియు మోటార్ టీం వారికి సరిపడా మందిని కూడా ఇవ్వాలని ఎలక్ట్రీషన్ వారికి కటింగ్ ప్లేయర్లు టెస్టర్లు స్కూడ్రైవర్లు సేఫ్టీ వస్తువులు ఇవ్వాలని అలాగే రైన్ కోట్స్ గొడుగులను తొందర్లోనే పంచాలని చెప్పడం జరిగింది. వాటర్ వర్క్స్ కార్మికులకు వారాంతపు సెలవులు సంవత్సరానికి 15 క్యాజువల్స్ లీవ్స్ ఇవ్వాలని అమలు చేస్తానని వాటర్ వర్క్స్ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి సమస్యలను సానుకూలంగా స్పందించారు.రాష్ట్ర కార్యదర్శి కందారపు రాజనర్సు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ అధ్యక్షులు మీర్జా అయ్యాజ్ బేగ్ ప్రధాన కార్యదర్శి పోతారాం ప్రభాకర్.కోశాధికారి ఎస్ నాగరాజు, ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు, దీవెన నడిపి నర్సవ్వ. వైరాజు శివ రాజవ్వ, బొకే జ్యోతి.. సాయి, చర్చల్లో పాల్గొన్నారు. సలహాదారు అన్నేపల్లి శ్రీనివాస్, సభ్యులు కంప్యూటర్ ఆపరేటర్స్ వరుణ్.మెగా సాయి. ప్రవీణ్. రాకేష్ విజయ్. జ్యోతి సంజీవ్, ఆనంద్, తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని

## పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి



**ముత్తారం అక్టోబర్ 31(జనంసాక్షి )**మొంథా తుపాన్‌తో మండలంలోని రైతులు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందాని ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ముత్తారం మండలం సర్వారం గ్రామం లోని తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మండలంలో వేయి ల ఎకరాల్లో వరి పంట,పత్తి పంటల నష్టం జరిగిన కూడా ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు కాని రైతుల పంట పొలాలను చూసిన దిక్కే లేదని అన్నారు.అరుకలలు కస్టపడి పండించిన పంటలు రైతులు నష్టపోతున్న కనీసం వ్యవసాయ అధికారులకు ప్రాథమిక అంచనా వేయాలని ప్రభుత్వం కాని మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో అదేశించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఇప్పటికే గ్రామాలలో చేతికొచ్చిన పంటలు నీట మునగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిన కూడా గ్రామాలలో కొనుగోలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి మొలకలెత్తడంతో పాటు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వరదలో కొట్టుకుపోతున్నాయి అని అన్నారు.. దీంతో రైతులు మరింత తీవ్రంగా నష్టం జరుగుతుందాని అన్నారు.ఇప్పటికైనా తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అన్నారు .అంతేకాకుండా మంత్రి శ్రీధర్ బాబు వ్యవసాయ అధికారులకు రైతుల నష్టం అంచనా వేయాలని ఆదేశాలను జరిచేయాలని డిమాండ్ చేసారు.అకాల వర్షాలకు రైతులు ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారని అన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, అక్టోబర్ 31 (జనం సాక్షి):** దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు. ప్రధానంగా ఆమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్ వంగ రామకృష్ణ అన్నం ప్రవీణ్ పెద్ది శివ కుమార్ దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్ గోలి కిరణ్ మూడెత్తుల మల్లేష్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి కిషన్ రెడ్డి బొమ్మ శ్రీనివాస్ కార్ రింగుల రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు మేష రాజయ్య మేడదా తిరుపతిరెడ్డి మూడేడ్ల రమేష్ గోరుకుంట్ల స్వామి బండి మల్లయ్య మిట్ట మోహన్రావు బైరెడ్డికొండల్ రెడ్డి భోగం సాయిరాం మర్రివీరారెడ్డి గడ్డి శ్రీనివాస్ జిల్లెల్ల సందీప్ రెడ్డి నాయకులు బుర్ర రమేష్ సరిగొమ్ముల సదయ్య మంకు అయిలయ్య గుండారపు సాయికుమార్ మారేపల్లి రమేష్ పైడిపల్లి దేవేందర్ దారా నరేష్ రేణిగుంట్ల రవీందర్ రావుల రాజబాబు జక్కు కుమారస్వామి అంతం మల్లారెడ్డిగాండ్ల వెంకటేష్ ఏడుకొండ సురేష్ రావుల రాజబాబు మహేందర్ ఆరే రమేష్ రెడ్డి గూడెపు ఓదెలు తాడం దిలీప్ మాన్సాని రవి దాసరి తిరుపతిరెడ్డి అంతంమల్లారెడ్డి దాసరి తిరుపతిరెడ్డి ఎండి అక్బర్ బాషా మురహరి రాజు గొట్టే రాజశేఖర్ కంచర్ల రవి మూడెత్తుల కుమార్ మోత్కూరి శ్రీనివాస్ ఎయిర్ కొండసురేష్ దంసాని రమేష్ దాసరి తిరుపతిరెడ్డి కేతిక తిరుపతిరెడ్డి ఉప్పుల మల్లారెడ్డి సంఘ లింగయ్య గొర్రె రఘుపతి మాదాస్ మహేందర్ జిల్లెల్ల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించిన ఎస్ఐ గణేష్



**ముస్తాబాద్ అక్టోబర్ 31 (జనం సాక్షి )**ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన 2కే రన్‌ను స్థానిక ఎస్ ఐ గణేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ నుండి ప్రారంభమైన రన్ ఏ ఎం ఆర్ గార్డెన్ వరకు సాగింది. ఈ సందర్బంగా ఎస్ ఐ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దామని పేర్కొన్నారు. అనంతరం పలువురు రాజకీయ యువ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయం నడక అల వాటు చేసుకోవాలని ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పాడుతుందని తెలిపారు. యోగ, వ్యాయామం చేయడంవల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సానుకూల మానసిక వైఖరి పైన అవగాహన కార్యక్రమం




**గంభీరావుపేట అక్టోబర్ 31 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ సౌజన్యం లో సానుకూల మానసిక వైఖరి పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సానుకూల మానసిక వైఖరిని అలవర్చుకోవడం వలన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ సచిన్ పరాగ్ జీవితంలో సక్సెస్ కావాలంటే ఎల్లప్పుడూ సానుకూల దృక్పధాన్ని అలవర్చుకోవాలని భారత మాజీ రాష్ట్రపతి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం , ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సానుకూల దృక్పథంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు జీవితంలో వైఫల్యం అనేది విజయానికి తొలిమెట్టుగా భావించాలన్నారు మనస్సుకు మెదడుకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ మనసుపై ఏకాగ్రత ఉంటే ఎలాంటి లక్ష్యనైనా సాధించవచ్చు అని , మొబైల్ ఫోన్లు అధికంగా వాడడం మన కెరీర్ ఎలా దెబ్బతి ంటుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చెందిన డాక్టర్ ఉషారాణి, లలిత కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇన్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం ప్రభాకర్. కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు. వి.వాణి జె శ్రావణ్, ఆది విష్ణు, మనోహర్, శ్రీనివాస్,, కృష్ణ ప్రసాద్, జగన్నాథం తదితర అధ్యాపక అధ్యాపకేతల బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## డిపిఓ వల్లంపల్లిలో ఆకస్మిక పర్యటన



**మేడిపల్లి,అక్టోబర్ 31 (జనంసాక్షి):**ఇటీవల గ్రూప్ 1 పరీక్ష లో ఉత్తిర్ణులై జగిత్యాల జిల్లాకి నూతన డిపిఓగా నియామకం కాబడిన యాదరి రేవంత్ ఈ రోజు జిల్లాలో తన మొదటి పర్యటనగా వల్లంపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. వల్లంపల్లి గ్రామంలో గ్రామా పంచాయతీ రికార్డులని పరిశిలించి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం , నర్సరీ , పాఠశాలలు ,ఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లు, అంగన్వాడీ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసారు .గ్రామంలో జరుగుతున్న అబివృద్ధి పనులు మరియు శానిటేషన్ పనులను చూసి అభినందించి సూచనలు చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల డి ఎల్ పి ఓ ధనలక్ష్మి,మేడిపల్లి ఎంపీఓ నీరజ , వల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది .

## పోలీస్ అమరవీరుల సంస్మరణ క్యాండిల్ ర్యాలీ



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అవ ంరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాన్ని గుర్తు చేశారు. ప్రజలను రక్షించడంలో పోలీసుల పాత్ర వెలకట్ట లేనిదని తెలియజేశారు. మనకోసం ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ సిబ్బందిని స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేపట్టాలని నిరసన తెలిపిన రైతులు



**తంగళ్ళపల్లి అక్టోబర్ 31(జలం సాక్షి).**తంగళ్ళపల్లి మండలం చింతలపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం సూచించిన నియమావళి మేరకు దాన్యం కేంద్రాలలో ఉన్నప్పటికీ నిర్వాహకులు అలసత్వం వహిస్తున్నారని రైతులు వాపోయారు. ధాన్యం తీసుకువచ్చి పది రోజులు గడుస్తున్నా కొనుగోలు ప్రారంభించలేదని కుంటి సాకులు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని, దాన్యం కొనుగోలు కేంద్రంలో నిరసన తెలిపారు. నాయకులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నారని కొనుగోలు చేయమని అడిగితే మాట దాటి వేస్తున్నారని తెలిపారు. అలాగే అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని గ్రామ రైతులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి: ప్రత్యేక అధికారి



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పెద్ద కొడప్గల్ మండల ప్రత్యేక అధికారి కిషన్ సూచించారు. శుక్రవారం మండలంలోని పోచారం తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి మార్క్‌ౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు పథకంలో పేర్లు వచ్చిన నేటి వరకు పనులు ప్రారంభించని వారు వెంటనే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శులు, లబ్ధిదారులు, ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ విజయవంతం




**ముత్తారం అక్టోబర్ 31(జనంసాక్షి)** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముత్తారం ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలోసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్బంగా ఏక్తా దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 6గంటలకు కేషన్ పల్లి గ్రామం నుండి హరిపురం వరకు 2కే రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల నుండి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తామని అన్నారు. వల్లభాయ్ పటేల్ పోరాట పఠిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారని అన్నారు. వల్లభాయ్ పటేల్ రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ ఆయనకు"సర్దార్బి రుదును ఇచ్చారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది..వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు వివిధ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ పటేల్ జయంతి పురస్కరించుకొని 2 కే రన్



### ఎస్సై వెంకట్ రావు

పిట్లం అక్టోబర్ 31(జనం సాక్షి)పిట్లం మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పిట్లం పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ రాష్ట్రీయ ఏక్తా దివస్ పురస్కరించుకొని స్థానిక ఎస్సై వెంకట్ రావు జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించారు అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమాన్ గుడి టెంపుల్ దగ్గర సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు రన్ గా వెళ్లారు. పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. దేశ ప్రజలంతా ఒకటే అనే నినాదంతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ అధికారి రాజా నరేందర్ గౌడ్ మండల విద్యాధికారి దేవి సింగ్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల కళాశాల యువతి యువకులు విశ్వ హిందు పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**తంగళ్ళపల్లి అక్టోబర్ 31(జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండల కేంద్ర ంలోని ఇందిరమ్మ కాలనీలో దివం గత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందం ర్భంగా ఆమె విగ్ర హానికి ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధాని అని అన్నారు. ఆమె బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటు పడ్డారని తెలిపారు. ఆమె ఆశ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మచ్చ శ్రీనివాస్, కటకం రాజు, గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, లింగాల భూపతి, సుద్దాల రెడ్డి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన " ఫ్రెషర్స్ డే " వేడుకలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30,(జనం సాక్షి)** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు " ప్రెషర్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ వరప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అనేది చాలా కీలకమైనదని ఈ దశలో విద్యార్థులు ఒక పద్ధతి ప్రకారం చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వేదిక మీద ఉన్న మీ అధ్యాపకులంతా ఉన్నత లక్ష్యాలతో చదివి ఈ స్థాయికి వచ్చిన వారిని కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ సబ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 31 (జనం సాక్షి)** :కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని11వ వార్డు మోత్కులగూడెంలోఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో కూడా తాను పాల్గొంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట తాజా,మాజీ కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



**వీణవంక అక్టోబర్ 31 (జనం సాక్షి)** వీణవంక సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్ ఉత్సాహకంగా సాగింది. శు క్రవారం రోజున మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నుండి నర్సింగాపూర్ వరకు ఉదయం 7 గంటలకు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని 2కె రన్ వీణవంక తహసీల్దార్ అనుపమ రావు జెండా ఊపి ప్రారంభించగా యువకులు,పెద్దలు,పోలీసులు సుమారు 100 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రన్నింగ్, వాకింగ్ జీవితంలో ఒక భాగంగా ఎంచుకొని ధృడంగా ఉండాలని ప్రస్తుత ఆహారపు అలవాట్ల దృష్ట్యా జీవితంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయని,వాటికి అనుగుణంగా ఆరోగ్యంగా ఉండటానికి శారీరక శ్రమ అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,నాయబ్ తాసిల్దార్ నిజామొద్దీన్,ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, యువకులు,పోలీస్ సిబ్బంది తదితరులు 2%ఎ% రన్ లో పాల్గొన్నారు.

## మదిన మజీద్ కమిటీ అధ్యక్షునిగా మొహమ్మద్ హైదర్ (బాబా) ఎన్నిక

**తంగళ్ళపల్లి అక్టోబర్ 31(జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మదిన మజీద్ కమిటీ అధ్యక్షునిగా మొహమ్మద్ హైదర్ (బాబా) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం రోజున మదిన మజీద్ కమిటీ సభ్యులు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించారు. అధ్యక్షునిగా మొహమ్మద్ హైదర్ (బాబా), ఉపాధ్యక్షుడిగా ఎండి సలీం, ప్రధాన కార్యదర్శిగా గౌసోద్దిన్,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మజీద్ కమిటీ సభ్యులు వెల్లడించారు. అందరి సూచన,సలహాలతో మజీద్ కమిటీ పాలకవర్గం సలహాలతో ముందుకు తీసుకువెళ్లి కమిటీ అభివృద్ధికి తోడ్పడుతానని నూతన అధ్యక్షుడు మొహమ్మద్ హైదర్ (బాబా)అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కోరుట్ల పశువైద్య కళాశాల

### ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మెట్ పల్లి, అక్టోబర్ 31(జనం సాక్షి)**మండలంలోని వేంపేట గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్ ప్రారంభించారు. ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు అనారోగ్యం ఉన్న గేదెలు,గొర్రెలు, మేకల్లో పేడ పరిశీలన చేసి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. డాక్టర్ ప్రకాష్, డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, 4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది మరియు వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని అలాగే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డా.కె మనీషా పటేల్, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎం .స్రవంతి రవికాంత్పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రవి గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, చిరంజన్, మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు శంకర్, శ్రీనివాస్ అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్బంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా వెటర్నరీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, వెటర్నరీ అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతికి నివాళులు

జనంసాక్షి గంగాధర న్యూస్:మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు,శుక్రవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చన్న ,కొలెపాక లక్ష్మణ్,సాగి అజయ్ రావు,రోమాల రమేష్, మంత్రి మహేందర్,మ్యాక వినోద్. తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతను చాటేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యత యాత్ర..

## ఉత్సాహంగా పాల్గొన్న విస్డం హైస్కూల్ విద్యార్థులు..



**చిగురుమామిడి అక్టోబర్ 31 (జనంసాక్షి):** దేశ ఐక్యతను చాటేఅందుకే,యువతను ఉత్తేజపరిచేందుకే పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ఐక్యత యాత్ర(రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ తెలిపారు. చిగురుమామిడి ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. విస్డం హైస్కూల్ కు చెందిన దాదాపు 350మంది విద్యార్థులు ఐక్యత జాతీయ ఏకత అనే సందేశాలతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.జాతీయ భద్రత,చట్ట సూక్షణ,ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలతో విశేష స్పందనను రేకెత్తించిందన్నారు. జాతీయ సమైక్యతకు పటేల్ చేసిన కృషి మరువలేనిదని పలువురు గుర్తు చేశారు.

# విచారణ అధికారినిని తప్పుదోవ పట్టించిన వివోఏలు

## ఉప్లూర్ లో విచారణ చేపట్టిన డిపిఎం

**కమ్మర్ పల్లి31అక్టోబర్ (జనంసాక్షి)** మండలంలోని ఉప్లూర్ గ్రామంలో భువనేశ్వరి మహిళ గ్రూప్ సభ్యులు వి వో ఏ సువర్ణ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సమాఖ్య భవనంలో డిపిఎం సంధ్య రాణి,ఐకెపి ఎపిఎం కిరణ్ కుమార్ లు విచారణ ను చేపట్టారు.2018 నుంచి నిర్లక్ష్యం చేస్తున్న వివోఏ సువర్ణ తమకు ఇబ్బందులు కలిగించారని,భువనేశ్వరి గ్రూప్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు కు తాను విచారణ కు వచ్చానని వెల్లడించారు.

సభ్యులను సమాఖ్య భవనానికి పిలిచి విచారణ మొదలు పెట్టారు.సభ్యురాలు వందన తాను 2018 కి ముందు అన్ని రుణాలు సక్రమంగా చెల్లించానని,2018 లో తనకు,తన భర్తకు ఆక్సిడెంట్ కావడంతో రుణం ఇప్పించాలని కోరాగ వివోఏ సువర్ణ ఉద్దేశ్యపూర్వకంగా రుణం ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేసిందని సభ్యురాలు వందన ఆరోపించారు.సుమారు 5 సంవత్సరాల నుంచి భువనేశ్వరి గ్రూప్ 10 మంది సభ్యులకు ఎలాంటి రుణాలు ఇప్పించలేదని గ్రూప్ సభ్యులు ఆరోపించారు.విచారణలో వివోఏ సువర్ణ గతంలో మేము రుణాలు ఇప్పించలేదనీ సువర్ణ అధికారులకు తెలిపారు.గ్రూప్ సభ్యులు కూడా రుణాలు ఇప్పించడానికి తనకు సహకరించలేదని



అధికారులకు తెలిపారు.

**డిపిఎం మాటను పట్టించుకోని వివోఎలు**

విచారణకు వచ్చిన డిపిఎం సంధ్యారాణి వివోఏ లను మినిట్స్ బుక్ లో చేపట్టిన విచారణ అంశాలను రాయమని వివోఏలకు చెప్పడంతో.వారు తమకు ఆరోగ్యం బాగాలేదని, మహిళ సమాఖ్య కోశాధికారితో మినిట్స్ బుక్ ని రాయించారు. అందులో భువనేశ్వరి గ్రూప్ సభ్యులు చెప్పిన అంశాలను రాయలేదని గ్రూప్ సభ్యులు నిరాకరించారు.రుణాలు సక్రమంగా ఇప్పించకుండా,పిడి ఆదేశాలను బేఖాతర్ చేసిన వివోఏ సువర్ణ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రూప్ సభ్యులు కోరారు.

# సుల్తానాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏక్తా దివాస్ 2 కే రన్

- రన్ ఫర్ యూనిటీ దేశ ఐక్యత, సోదరా భావాన్ని పెంచుతుంది
- దేశ ఐక్యతకు కృషి చేసిన మహానేత సర్దార్ వల్లభాయ్ పటేల్
- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ శాఖ ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 2కే రన్, స్థానిక,బస్టాండ్ నుండి సెయింట్ మేరీస్ స్కూల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప మానవతావాది అని, భారత స్వాతంత్రం అనంతరం మొట్టమొదటి హెూం మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చిన్నచిన్న రాజ్యాలుగా ఉన్న మన భారతదేశాన్ని ఐక్యం చేసిన మహా నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై అశోక్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మహేందర్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నీట మునిగిన వరి పంటలు

## ప్రభుత్వం ఆదుకోవాలని సుందరగిరి రైతుల విజ్ఞప్తి..



**చిగురుమామిడి అక్టోబర్ 31 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం సర్వే చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కొమురయ్యకు చెందిన 5ఎకరాలు,కక్కెర్ల హనుమన్లు కు చెందిన 2ఏకరాలు,కక్కర్ల రాజయ్యకు చెందిన 3ఎకరాలు,కక్కెర్ల రాజుకు చెందిన 2ఎకరాలు,తాళ్లపల్లి వెంకన్నకు చెందిన 2ఎకరాలు,కక్కెర్ల నారాయణ కు చెందిన 2ఎకరాల వరి పొలాలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులకు ఎవరికి ఫోన్ చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇది చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సర్వే చేసి ఎకరాన 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లెలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- నష్టపోయిన రైతుకు ఎకరానికి 40 వేలు చెల్లించాలి
- రైతులకు పరిహారం ఇచ్చేవరకు బీజేపీ పోరాటం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి

**సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) :** మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఐకేపీ సెంటర్ ని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు మీస అర్జున్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి సందర్శించారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను, ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి,రైతులతో మాట్లాడారు.అనంతరం వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షం కారణంగా ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంట నష్టపైన రైతులకు ఎకరానికి 40 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, అంతేకాకుండా కొనుగోలు కేంద్రాలు వర్షంతో తడిచిన వరి ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల పేరుతో కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన మూడు క్రాపుల మాదిరిగానే,ఈ వానాకాలం పంటలో కూడా నల్ల గింజ తేమ ఉన్నప్పటికీ, రైస్ మిల్లర్లు తిరస్కరించకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వారు స్పష్టం చేశారు.పెద్దపల్లి నియోజకవర్గంలో అన్ని కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఓదెల,శ్రీరాంపూర్,పెద్దపల్లి మండలాల పరిధిలో పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి రైతులకు నష్టపరిహారం ఇచ్చేవరకు రైతుల పక్షాన తాము పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. గతంలో రైతు నాయకుడిగా తిరిగిన ఎమ్మెల్యే విజయరామారావు, ఇప్పుడు రైతుల కష్టాలను పట్టించుకోకుండా,జూబ్లీ ఎలక్షన్లకు డబ్బుల గురించి తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడాలని, లేకపోతే ఆ పార్టీకి వ్యతిరేకంగా రోడ్డు ఎక్కి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, అమరగాని ప్రదీప్ కుమార్, నాయకులు చాతరాజు రమేష్, పెర్క రమేష్,మారం రమేష్,రామకృష్ణ,మల్కా భాగ్యలక్ష్మి, భూసరపు సంపత్, ఎర్రం సంతోష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శశి వర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



# గంకా మెడికల్ ఫిట్నెస్ పేరుతో మోసాలు చేస్తున్న హాస్పిటల్ మాఫియా

## ప్రముఖంగా హైదరాబాదులో ప్రీతి డయాగ్నొస్టిక్ సెంటర్ నిరువాహితులు

### కథలాపూర్ మండలంలోని యువకుల ఆవేదన

**కథలాపూర్,అక్టోబర్ 31 (జనం సాక్షి)** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కువైట్, బెహరన్, సౌదీ, వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు ఏజెంట్ త్రో వీరు గంకా జిసిసి పేరుతో పరీక్షలు నిర్వహిస్తూ ఒక్కొక్కరు దగ్గర 8500 రూపాయలు టెస్టుల పేరుతో వసూలు చేస్తూ ఒక రోజులో 20 నుండి 30 మందికి సుమారు రెండు లక్షల నుండి రెండు లక్షల 50 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.ఆ రూపాయలు కూడా ఆన్లైన్ పేమెంట్ తీసుకోవడం లేదు ఇలాంటి రిసిప్ట్ కస్టమర్ కు ఇవ్వడం లేదు. దీని వెనక దాగున్న మర్మం ప్రభుత్వానికి పన్ను ఎగవేత ముఖ్య ఉద్దేశం అలాగే వీరు రోజుకు 20 నుండి 30 మందిలో మూడు నుండి నలుగురు వ్యక్తులను మాత్రమే ఫిట్ సర్టిఫికెట్ ఇచ్చి మిగతా వారిని అన్ఫిట్ అని ఒకే పరీక్షతో నిర్ధారిస్తున్నారు, నిరుద్యోగ యువత లక్షల రూపాయలు ఏజెంటుకు ఇచ్చి తాము ఆరోగ్యపరంగా అంతా బాగానే ఉంది అని ఈ ప్రముఖ సెంటర్లకు వెళ్లిన వారికి నిరాశ మిగులుతుంది వచ్చిన గల్ఫ్ ఉపాధి మంచి అవకాశాలను కోల్పోవడంతో పాటు ఏజెంట్ కు కట్టిన లక్షల రూపాయలను వీరు నష్టపోవలసి వస్తుంది, దానికి కారణం ప్రముఖ సెంటర్ల డాక్టర్లు ఇచ్చే అన్ఫిట్ అనే సర్టిఫికెట్ ఏ కారణం, వారు ఇచ్చే సర్టిఫికెట్ కి వెళ్లిన యువకుల ఆరోగ్య పరిస్థితికి సంబంధం లేకుండా సర్టిపై చేస్తున్నారు, వారు ఇచ్చే సర్టిఫికెట్ కి అనగా ఇంతటి ఆరోగ్యపరమైన సమస్యలు మాకు ఉన్నాయా అన్న ఆవేదనతో యువత ఇంటిదారి పట్టి తమ దగ్గరలోని క్వాలిఫైడ్ ఎంబీబీఎస్ లేదా ఎండి డాక్టర్స్ వద్ద ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా మన డాక్టర్స్ చెప్పిన మాట మీరు పూర్తి ఆరోగ్యం గా ఉన్నారు, మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు, అని సర్టిపై చేస్తున్నారు, కానీ దానికి ప్రముఖ గంకా మెడికల్ సెంటర్ వాళ్లు ఇచ్చే బదులు ఇండియన్ వెర్షన్లో మీరు పూర్తిగా ఆరోగ్య వంతులే కానీ జిసిసి మెడికల్ పరీక్షలపరంగా మీరు అన్ఫిట్ గా ఉన్నారు, మరి ఇది ఏ విధంగా సాధ్యమో వారే చెప్పాలి, ఆరోగ్యం అనేది మనిషికి గల్ఫ్ లో ఒక విధంగాను ఇండియాలో ఒక విధంగా ఉంటుందా ,? విచిత్రం ఏమిటంటే ఒకానొక కథలాపూర్ మండలంలోని గ్రామానికి చెందిన ఓ యువకునికి గల్ఫ్ పోవాలని ఆశతో హెల్త్ చేకప్ చేసుకుంటే హెచ్ఐవి ఉంది అని ప్రముఖ సెంటర్ వాళ్లు అన్ఫిట్ చేశారు. ఆ యువకుడు భయాందోళనలో చనిపోదామనే ఒక మెంటల్ స్టేజ్ కి వెళ్లాడు కానీ వారి స్నేహితులు అందించిన మనోబలంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లిన ఆ యువకుడు ఒకటి కాదు రెండు హాస్పిటల్స్ లోనూ పరీక్షలు చేసుకోగా అతనికి ఎలాంటి వ్యాధి సోకలేదని నిర్ధారణ అయింది, యువత ఇట్టి మెడికల్ ను ప్రభుత్వం దృష్టికి చేరేలా మెడికల్ మాఫియా పై ప్రభుత్వందృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని. ఆవేదన వ్యక్తం చేసాడు. గల్ఫ్ వెలుతాం అని మెడికల్ కి వెళ్లి నష్టపోతున్నమ్ అని బాధితులు కోరుతున్నారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళాలి అనుకునే యువకులు ఈ గంకా మెడికల్ మాఫియా వలలో చిక్కి ఉపాధిని కోల్పోతున్నారు అలాగే లక్షల్లో అప్పుల్లో మునిగి అవి తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.మండలం లోని యువకులు తెలియజేశారు.



# విద్యా సంక్షేమానికి పెద్దపీట

**చొప్పదండి ,అక్టోబర్ 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలను ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయల నిధులు నూతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, అధికారులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మరియు వాకర్స్ టీం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి చొప్పదండి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిట్ కథలాపూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో విజయవంతం



**కథలాపూర్ అక్టోబర్ 31 (జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని శుక్రవారం ఉదయం నిర్వహించిన భారత దేశ ఉక్కు మనిషి స్వాతంత్ర తొలి హోమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కథలాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ పాలుగొని విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ శ్రీను ముత్తయ్య మరియు పాత్రికేయులు జనం సాక్షి ఆర్వీ కరుణాకర్ శ్రీకాంత్ సతీష్ మరియు నరేష్ మండలంలోని యువకులు పలు రాజకీయ నాయకులు పాల్గొని ఎస్ఐ కి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలి

## ఎస్ఐ ఆంజనేయులు

**గాంధారి అక్టోబర్ 31 జనంసాక్షి** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ఏకతా దివస్ నీ పురస్కరించుకొని స్థానిక ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో 2కె రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం నెహ్రూ చౌరస్తా నుండి మీదుగా శివాజీ చౌరస్తా వరకు ఈ 2కె రన్ నిర్వహించినట్లు తెలిపారు. ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ..భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం బ్రిటీషు రాజ్యంలో స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న వివిధ ప్రాంతాలను సమైక్యతా స్ఫూర్తితో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేశారని గుర్తు చేసుకున్నారు. 'ఉక్కు మనిషి'గా పేరొందిన ఆయన స్ఫూర్తిని ప్రతిఒక్క




పౌరుడు కొనసాగించాలని ఆకాంక్షించారు. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడాటానికి తమను తాము అంకితం చేసుకుంటామని, తోటి వారితో సమైకత్య స్ఫూర్తి సందేశాన్ని పంచుకుంటామని 2కె రన్ లో పాల్గొన్న యువత, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, బీసీ నాయకులు, వైద్యులు, మండల గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయాలి: ఎస్సై..

### ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్: జాఫర్ షా

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 2కె రన్ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ చౌరస్తా వరకు పరుగు కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశం మొత్తం ఒక్కటేనని 563 సంస్థానాలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసాడని తెలిపారు. భారతదేశము యొక్క గొప్పతనాన్ని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయాలని, ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తదనంతరం నాయకులు జాఫర్ షా మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడానికి చాలా కష్టపడ్డాడని, బ్రిటిష్ వాళ్ళు భారతదేశానికి స్వాతంత్రం ప్రకటించాక కాశ్మీర్, హైదరాబాద్ వంటి సంస్థానాలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసాడని తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్ నిజాం నవాబ్ వ్యతిరేకత ప్రకటించడంతో యుద్ధం ప్రకటించి హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారతదేశంలో విలీనం చేశాడని, అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఉక్కు మనిషి అని బిరుదు ఇచ్చారని తెలిపారు. భారతదేశం కోసం పోరాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చిన ఆశించలేదని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది, యువకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



# తడిసిన దానిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..

## అధైర్య పడవద్దని రైతులకు భరోసా :ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్

**తంగళ్ళపల్లి అక్టోబర్ 31 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండలం, చింతలపల్లి గ్రామంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే



కొనుగోలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ధాన్యం తూకం వేసేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ యూనిటీ డే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనంసాక్షి)** ఆర్కే గ్రూప్ అఫ్ కళాశాల ల మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని నేషనల్ యూనిటీ డే స్థానిక ఆర్కే గ్రూప్ ఆఫ్ కళాశాలలు మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు ఆర్కే కళాశాల నుండి సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఆర్కే ఎస్ ఆర్ కె, వి ఆర్ కె, విద్యార్థులు ఎన్ సి సి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. తదనంతరం వల్లభాయ్ పటేల్ విగ్రహమునకు పూలమాలలు వేసి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండంట్ సీఈఓ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని 2018 అక్టోబరు 31న ఆవిష్కరించారు.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ అని పిలుస్తున్నారు.యువత దేశ సమైక్యతను సమగ్రతను కాపాడడం లో ముందుండాలని కలిసికట్టుగా ఉంది దేశ అభివృద్ధిలో అందరు ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో ఆర్కె సీఈఓ మరియు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ శంకర్, ఎస్సై రాజారాం, రోటరీ మెంబర్స్ సుధాకర్, ధనంజయ్, నాగభూషణం, కాశినాథం,, సంతోష్,డీన్ నవీన్ కుమార్ , ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్, లింగం నర్సారెడ్డి , ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి క్యాడెట్స్ ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








# ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల తనిఖీ

**ఆర్మూర్ అక్టోబర్ 31 ( జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను ఆర్ సి ఓ గంగారం శుక్రవారం తనిఖీ చేశారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల చదువు, వసతులు, భోజన వసతిని నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినందున పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.ఆయన వెంట ప్రిన్సిపల్ ఆర్ సోమ్లు,వార్డెన్ పవన్ ఉన్నారు.



# రైల్వే పనుల వలన బానప్ప చెరువు ధ్వంసం

**భారీ వర్షాలతో చెరువుకు గండి...**

**పంట పొలాలలో మేటలు వేసిన మట్టి..**

**నీట మునిగిన పంట పొలాలు..**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ధర్నా..**



**తంగళ్ళపల్లి అక్టోబర్ - 31 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండలం, రామచంద్రాపూర్ గ్రామ శివారులోని బానప్ప చెరువును అనుకొని చేపట్టిన రైల్వే పనుల వలన చెరువు మత్తడిపై భారీ వాహనాల రాకపోకల వలన మత్తడి పూర్తిగా ధ్వంసం అయిందని గ్రామ రైతులు రైల్వే పనులు జరుగుతున్న ప్రాంతంలో ధర్నాకు దిగారు. చెరువు నిండి మత్తడి ద్వారా నీరు బయటకు వెళ్లడం లేదని దీనివలన చెరువు ఆయకట్ట కింద ఉన్న పంట పొలాలకు తీవ్ర నష్టం జరుగుతుందని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వలన చెరువు నిండుకొని గండి పడడంతో మత్తడికి అడ్డుగా పోసిన తాత్కాలిక రహదారి మట్టి పంట పొలాలలో మేటలు వేసిందని చేతికి అందొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతో చేసేదేమీ లేక రైతులు రైల్వే నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో మాకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం తుపాను వల్ల నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50,000/- వేల రూపాయలు చెల్లించాలి..

## తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము..



**జమ్మికుంట, అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఇల్లందకుంట మండల కేంద్రం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం రోజున తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలిస్తూ, నిన్న మొన్న మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని వారిని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రైతంగం ఆరుగాలం కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫానుల వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి ?10,000/- ఇస్తామనడం సిగ్గుచేటు అని ఇది మూలిగేనక్కపై తాటి పండు పడ్డ విధంగా ప్రభుత్వ విధానం ఉందన్నారు.ఇల్లంధకుంట మండలం లోని అన్ని గ్రామాల్లో వరి, పత్తి, పంటలు చేతికొచ్చే దశలో సుమారు 2500 ఎకరాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50,000/- వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతంగాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఇల్లంధకుంట మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు కామారెడ్డి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి జన్మభూమి రోడ్డులో ఉన్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అనేక సంస్థానాలు భారతదేశంలో కలవకుండా ఉన్న సమయంలో నాటి హెూం మంత్రి ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశాడని, తెలంగాణ రాష్ట్రం కూడా నిజాం కబంద హస్థాల్లో ఉంటే,నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధారకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారూ అని, ఆ మహనీయుని 150 వ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా యాత్ర నిర్వహించడం ఆనందదాయం అని అన్నారు. నేటి పౌరులకు ప్రతి ఒక్కరికి ఆ మహనీయుని గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.

# నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపకూడదు..

## - అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణశ్రీ..

గోదావరిఖని, జనంసాక్షి : నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపకూడదని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి టోకు వ్యాపారులను కోరారు.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశాల మేరకు కళ్యాణ్‌నగర్ టోకు వ్యాపారులతో రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన జరుగుతున్న అనర్ధాలనువారికి వివరించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.నగర పాలక సంస్థ ఆద్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి భారీ ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు.ఇతర ప్రాంతాల నుండి నగరానికి రవాణా అవుతున్న నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి గురించిన సమాచారం నగరపాలక సంస్థకు అందించి సహకరించాలని కోరారు.కాగా



తమకు మూడు రోజులు గడువు ఇవ్వాలని టోకు వ్యాపారులు కోరుతూ ఆ తరువాత నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపబోమని స్వచ్ఛందంగా హామీ పత్రం రాసి ఇచ్చారు.ప్లాస్టిక్ కారణంగా జరుగతున్న హాని ని వివరించి ప్రత్యామ్నాయంగా భూమిలో త్వరగా కలిసిపోగలగిన వస్త్రం, జనపనార, కాగితం వంటి వస్తువులతో తయారు చేసిన వస్తువులు వాడేలా సంఘాల సమావేశాల్లో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మెప్మా టిఎంసి మౌనిక, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు నాగ భూషణం, సంపత్, సీనియర్ అసిస్టెంట్‌లు కల్‌రామ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి ఇవ్వడంపై 53వ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎకో వారియర్స్ ప్రతినిధులు కరుణాకర్, మహేందర్, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో బ్యాంకు లింకేజీలు శ్రీనిధి పీఎం సావంది లక్ష్యాలను పూర్తిచేయాలి ముస్సిపల్ కమిషనర్ టి రమేష్



**సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి)** మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం,ఆర్ పి లతో జరిగిన సమావేశంలో కమిషనర్, తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణ సమాఖ్యలో ఉన్నటువంటి అన్ని సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రతి సంఘంలో ప్రతి సంఘ సభ్యురాలు ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని శ్రీనిధి లోన్ తీసుకున్న బ్యాంకు లింకేజీ లోన్ తీసుకున్న ఏదైనా దురదృష్టవశాత్తు సంఘ సభ్యురాలు చనిపోతే ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు వర్తిస్తుందన్నారు. సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు ఈకేవైసీ మెంబర్ వారిగా అప్డేట్ చేసుకుంటేనే లోను బీమా ప్రమాద బీమా వర్తిస్తుంది.త్వరగా ప్రతి సభ్యురాలుఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని శ్రీనిధి రికవరీ, బ్యాంక్ లింకేజీ లోన్ తీసుకున్నటువంటి రికవరీలో ఎంపిఏ లేకుండా చూసుకోవాలని పిఎం స్వానిది లోను పూర్తిగా చెల్లించిన వాళు తిరిగి అప్లై చేసుకోవాలని రికవరీ ఉన్న వాళ్ళు కూడా ఎన్పీఏ లేకుండా రికవరీ చేసుకోవాలని ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని విషయాలు సంఘ సభ్యుల వారిగా కిందిస్థాయిలో సంఘాల లీడర్లతో పాటు ప్రతి మెంబర్ వారిగా కింది స్థాయి వరకు అందేలా చూడాలని కోరారు.కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రతి ఆర్ పి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి నుంచి ఆర్ఎం ఆర్ఎం దుర్గాప్రసాద్ శ్రీనిధి మేనేజర్ ప్రభాకర్,మెప్మా సిబ్బంది సిబ్బంది స్వరూప కో మేనేజర్ సార్ అలిముద్దిన్ మెప్మా ఇంచార్జ్ క్రాంతికుమార్ మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

# 'ఖని'లో ఇందిరాగాంధీ వర్ధంతి..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులు గట్ల రమేష్,యాకుబ్ మాట్లాడుతూ దేశ మాజీ ప్రధానిగా స్వర్గీయ ఇందిరాగాంధీ ఎన్నో గొప్ప పనులకు శ్రీకారం చుట్టారని, దేశంలో నిరుపేదలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో 'గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని,దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమై ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా కీర్తింపబడిన మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచారని,ఆమె ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు, ఎండీ. ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, సన్నీభాయ్,శ్రీనివాస్‌రెడ్డి, కళ్యాణ్, గుర్రం గోపి, అల్లి శంకర్, చెరుకు శంకర్,హఫీజ్,కుమార్,అడప కృష్ణ,వెంకటేష్,తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులున్నారు.

# ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 31 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 కార్యాలయంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ 150వ జయంతిని పూరస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడుతోపాటు అన్ని డిపార్ట్మెంట్ల అధిపతులు పాల్గొని వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ముక్కలుగా విడిపోయిన భారత దేశాన్ని ఐక్యం చేసిన మహానుభావుడు వల్లబ్ భాయ్ పటేల్ అని కొనియాడారు. దేశానికి మొదటి హెూం మంత్రిగా పని చేసిన ఆయన దేశానికి ఎంతగానో సేవ చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. వల్లబ్ భాయ్ పటేల్ జయంతిని భారత ప్రభుత్వం ప్రతి ఏటా 'జాతీయ ఐక్యతా దినోత్సవం' గా నిర్వహించడం ఆయనకు సరైన నివాళి అని తెలిపారు. అనంతరం జీఎం ఆఫీస్ సిబ్బందిచే జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా డీజీఎం(ప) పీ. అరవింద్ రావు, అధికారులు చంద్రశేఖర్, ధనంజయ్, వెంకటరామి రెడ్డి, బందోపాధ్యాయ, షరీఫ్ మొహమ్మద్, వంశీధర్, ఎస్.సాధన్,్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో జాతీయ ఐక్యతా దినోత్సవం..



**గోదావరిఖని, జనంసాక్షి :** భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ (భారత ఉక్కు మనిషి), ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధులు, వందలాది స్వదేశీ సంస్థానాలని విలీనంచేసి ఐక్య భారతాన్ని నిర్మించిన ఐక్య-శిల్పి, చిన్నభాషలు, మతాలు సంస్కృతులు, ఉన్న ఈ దేశాన్ని మహా శక్తివంతమైన ఏక భారతంగా నిలిపిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకోవడమే కాకుండా స్వాతంత్ర్యానంతరం దేశం లోని వందలాది సంస్థానాల నుండి ఉద్భవించిన ప్రతిఘటనను తనదైన శైలిలో పరిష్కరించి దేశాన్ని ఒకేతాటిపైకి తెచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి,దేశాన్ని ఒకేజాతిగా నిలబెట్టిన ఘనత సర్దార్ వల్ల భాయ్‌పటేల్‌దని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశపురోగాభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.సీనియర్ పీఓ హన్మంతరావు అందరిచే ప్రతిజ్ఞ నిర్వహించారు.దేశ ఐకమత్యాన్ని,సమగ్రతను, భద్రతను కాపాడటంలో అంకితభావంతో వ్యవహరిస్తామని,అలాగే ఈ సందేశాన్ని నాతోటి వారికి చేరవేయడంలో కృషిచేస్తానని ప్రతిన బూనుతున్నాను.సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగా సాధించబడిన దేశసమైక్యతా స్ఫూర్తికి అనుగుణంగా నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను.దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో సైతం నా వంతు పాత్ర నేను పోషిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.దేశ భద్రతను నిలబెట్టడానికి, దేశ సమైక్యతను కాపాడటానికి,తమవంతు కృషిచేస్తామని,ఈ భావనను చుట్టు ప్రక్కల ఉన్నవారికందరికి తెలియజేస్తామని జాతీయ ఐక్యతా దినోత్సవ సందర్బంగా అందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, ఎజియం ఐఇ ఆంజనేయులు, ఎఐటియుసి ప్రతినిధి రాజు, అధికారులు ధనలక్ష్మిభాయి, బీమా, లక్ష్మిరాజు, సాంబశివరావు,సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్,హన్మంతరావు, ఫిరోజ్‌ఖాన్, శ్రీధర్, జియం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


# వృత్తివిద్యా శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 31 (జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్న ఏరియా అధికార ప్రతినిధి పీ. అరవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సులకు సింగరేణి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ మహిళలలు, యువతకు, కార్మికుల పిల్లలకు, మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిసైనింగ్, బ్యూటిషియన్, కంప్యూటర్, మగ్గం వర్క్స్, స్పోకెన్ ఇంగ్లిష్, ఫోటోషాప్, మల్టిమీడియా, జ్యూట్ బాగ్స్ తయారీ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఆర్జీ-2ఏరియా జీఎం కార్యాలయంలోని కమ్యూనికేషన్ సెల్‌లో ఈ నెల 10లోగా తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

# దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటీయూసీది ఎనలేని కృషి..

## - కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జెండా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసిది ఎనలేని కృషి ఉందని, కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జండా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటియుసి చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటియుసి ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారని వాటిని ఎదుర్కోవాలంటే పోరాటం వల్లనే సాధ్యమవుతుందని వారు అన్నారు. నేడు సింగరేణి లో కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఏఐటియుసి చేసిన పోరాటాలేనని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు నాయిని శంకర్, లెనిన్, నవీన్, పొన్నం రంజిత్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా ఏక్తా దివస్

**కోనరావుపేట(జనంసాక్షి):**
భారతదేశ మొదటి ఉప ప్రధాని, మొదటి హెూమ్ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కోనరావుపేట పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ దేశ సమగ్రత ,ఏకత్వాన్ని సాధిచడం ప్రతి పౌరుని భాద్యత అని అందుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది కోనరావుపేట మండల యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి

**కోనరావుపేట(జనంసాక్షి):**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా నాయకులు చేపూరి గంగాధర్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి ఎన్నో సేవలు చేశారని మరువలేని గుర్తింపు దేశానికి తీసుకువచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మందాల లింబయ్య సొసైటీ డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి నాయకులు బెజగం ధర్మయ్య, గొట్టే శంకర్ పాల్గొన్నారు.

## కేటీఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో లాప్‌టాప్ అందించిన వీహెచ్ఆర్..

గోదావరిఖని, జనంసాక్షి :
హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కరీంనగర్ జిల్లాకు చెందిన నివేదిత అనే విద్యార్థినికి కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ పిలుపులో భాగంగా శుక్రవారం బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాల్ల హరీష్‌రెడ్డి, కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి లాప్‌టాప్‌ను శుక్రవారం అందించారు. కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ అనే ఒక పిలుపు ద్వారా ఎంతో మంది పేదలకు భరోసాగా మేమున్నామని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరికో అపన్న హస్తం అందించామని, భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలోని పేదలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు ముందుంటామని హరీష్‌రెడ్డి తెలిపారు.





## ఉద్యోగ విరమణ క్రీడాకారుడు కిరణ్‌క్రిస్టోఫర్‌కు సన్మానం..

**యైటింక్లయిన్, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన కోల్ ఇండియా స్థాయి క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాకారుడు జూపాక కిరణ్ క్రిస్టోఫర్‌ను సింగరేణి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వివిధ ఏరియాలకు చెందిన సింగరేణి క్రీడాకారులు హాజరై, కిరణ్ క్రిస్టోఫర్-నళిని దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిరణ్ ఒక మంచి ఉద్యోగి, పూర్తిస్థాయి నైపుణ్యం కలిగిన క్రీడాకారుడని కొనియాడారు. పలు స్థాయి పోటీలలో పాల్గొని సింగరేణికి విశిష్ట గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ముకేష్‌కుమార్, అసిఫ్ యాసిన్, కెఎల్ఎన్ ప్రసాద్, కుశనపల్లి శంకర్, ఆరె శ్రీనివాస్, బుర్ర దేవేందర్‌గౌడ్, అల్లం రమేష్, పాముల శేషగిరి, గంధం శ్రీనివాస్, దగ్గుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రపాల్, తాండూరి సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన హరీష్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణరావు ఇటీవలే స్వర్గస్తులైన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి పరామర్శించారు. స్వర్గీయ తన్నీరు సత్యనారాయణరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అదేవిధంగా వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్‌పాషా, తాజా మాజీ కార్పొరేటర్లు ఎన్వి. రమణరెడ్డి, రవినాయక్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, నడిపల్లి సాయి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అతహరుద్దీన్, ఎర్రగోళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఐక్యతను చాటేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యత యాత్ర..

### ఉత్సాహంగా పాల్గొన్న విస్డం హైస్కూల్ విద్యార్థులు..

**చిగురుమామిడి అక్టోబర్ 31 (జనంసాక్షి):**
దేశ ఐక్యతను చాటేఅందుకే, యువతను ఉత్తేజ పరిచేందుకే పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ఐక్యత యాత్ర(రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ తెలిపారు. చిగురుమామిడి ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. విస్డం హైస్కూల్ కు చెందిన దాదాపు 350మంది విద్యార్థులు ఐక్యత జాతీయ ఏకత అనే సందేశాలతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు. జాతీయ భద్రత, చట్ట సూక్షణ, ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలతో విశేష స్పందనను రేకెత్తించిందన్నారు. జాతీయ సమైక్యతకు పటేల్ చేసిన కృషి మరువలేనిదని పలువురు గుర్తు చేశారు.

